



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
మే 23, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## నేషనల్ హెరాల్డ్ కేసులో సీఎం రేవంత్



విరాళాలిస్తే పదవులు కట్టబెడతామని ప్రలోభ పెట్టారు

చార్జిషీట్‌లో ప్రస్తావించిన ఈడీ

ఆరోపణలపై స్పందించని ముఖ్యమంత్రి



## రెండ్రోజులు తేలికపాటి వానలు

::: కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు

## బెయిల్ పిటిషన్ 27సార్లు వాయిదానా?

::: సుప్రీంకోర్టు అసంతృప్తి



# బీఆర్ఎస్‌లో కవిత లేఖ కలకలం

ఎల్కతుర్తి సభపై ఫీడ్‌బ్యాక్ పేరిట పలు అంశాల ప్రస్తావన...

సభ నిర్వహణ,కేసీఆర్ ప్రసంగాన్ని విశ్లేషిస్తూ సాగిన లేఖ

లేఖ కాదు.. సూచన అంటున్న సన్నిహితులు



హైదరాబాద్: ఎల్కతుర్తిలో గత నెల 27న జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వచ్చిన స్పందన, తన తండ్రి కేసీఆర్ ప్రసంగం తీరుతెన్నులను విశ్లేషిస్తూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాసినట్లుగా చెప్తున్న లేఖ పార్టీలో కలకలం రేపుతోంది. అమెరికాలో తన కుమారుడు ఆదిత్య గ్రాడ్యుయేషన్ వేడుకకు హాజరయ్యేందుకు వెళ్లిన కవిత శుక్రవారం హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. కవిత హైదరాబాద్‌కు చేరుకున్న తర్వాతే లేఖ అంశంపై స్పందించే అవకాశముంది. అయితే కవిత రాసింది లేఖ కాదని, తన అభిప్రాయాలతో రాసిన నోట్ మాత్రమేనని ఆమె సన్నిహిత వర్గాలు చెప్తున్నాయి. రజతోత్సవ సభపై కేసీఆర్‌కు ఫీడ్‌బ్యాక్ ఇచ్చేందుకు తయారుచేసుకున్న నోట్స్ బయటకు ఎలా లీక్ అయిందనే కోణంలోనూ చర్చ జరుగుతోంది.

### లేఖలో పేర్కొన్న అంశాలు

ఎల్కతుర్తి సభ పార్టీ కేడర్‌లో కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. అందరూ మీ (కేసీఆర్) ప్రసంగం చివరి వరకు ఆసక్తిగా విన్నారు. ఆపరేషన్ కగార్, రేవంత్ ప్రభుత్వ వైఫల్యాలు, పహల్గామ్ అమరులకు నివాళి, ప్రసంగంలో రేవంత్ పేరును ప్రస్తావించకపోవడం అందరికీ నచ్చాయి. తెలంగాణ అంటే బీఆర్ఎస్ అనే విషయాన్ని బలంగా చెప్తారని ఆశించారు. ప్రసంగంలో మరింత పంచ్ ఉండాలని

(మిగతా 2వ పేజీలో)



# మిస్ 'కళలు'.. అదుర్స్

## శిల్పకళా వేదికలో మిస్ వరల్డ్ టాలెంట్ గ్రాండ్ ఫినాలే

### మొదటి మూడు స్థానాల్లో ఇండోనేషియా, కామెరూన్, ఇటలీ

హైదరాబాద్: మిస్ వరల్డ్ పోటీల్లో భాగంగా హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో గురువారం రాత్రి నిర్వహించిన 'టాలెంట్ గ్రాండ్ ఫినాలే విభిన్న కళలతో అలరించింది. 24 దేశాలకు చెందిన పోటీదారులు ఎంపికైన ఈ ఫినాలేలో మిస్ ఇండోనేషియా (పియానో) మొదటి స్థానంలో నిలవగా, మిస్ కామెరూన్ (సింగింగ్) రెండవ స్థానంలో, మిస్ ఇటలీ (బ్యాలే నృత్యం) మూడో స్థానంలో నిలిచారు. అద్భుతమైన పియానో సంగీతంతో మిస్ ఇండోనేషియా వేదికను సోల్‌ఫుల్ ఫీల్‌లో ముంచెత్తింది. శ్రావ్యమైన పాశ్చాత్య సంగీత వెల్లువతో 'గుడ్‌నెస్ ఆఫ్ గాడ్' పాట పాడి మిస్ కామెరూన్ ప్యానెలిస్టుల మనసు దోచుకుంది. మిస్ ఇటలీ ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక విశిష్టతను కలిగిన బ్యాలేను ప్రదర్శించింది. ఇండియన్ కంటెస్టెంట్ మిస్ ఇండియా నందిని గుప్తా చేసిన బాలీవుడ్ హిట్ సాంగ్ దోల్ భాజే సాంగ్ వేదికను దద్దరిల్లేలా చేసింది. భారతీయ సంస్కృతిని మిస్ వరల్డ్ వేదికపై ఘనంగా ప్రదర్శించడం సంతోషంగా ఉందని నందినీ గుప్తా తెలిపారు. చివరగా మొత్తం 24 మంది పోటీదారులు రాను బొంబాయికి రాను, అద్దాల మేడలున్నయే అంటూ తెలుగు పాటలకు స్టెప్పులేశారు. కాగా, అత్యవసర సమయాల్లో

(మిగతా 2వ పేజీలో)

# సీఎం రేవంత్‌లో అపరిచితుడు: కేటీఆర్

ఒకే అంశంపై రోజుకో రీతిలో మాట్లాడుతున్నాడు: కేటీఆర్

పర్సంటేజీల నుంచి దృష్టి మళ్లించేందుకే కేసీఆర్‌కు నోటీసులు

కాళేశ్వరాన్ని కూల్చి మళ్లీ నిర్మించి కమీషన్లు తీసుకోవాలనే కుట్ర

పీసీ ఘోష్ కమిషన్ విచారణ పూర్తయినా పొడిగింపు ఎందుకు?

మిస్ వరల్డ్ పోటీలకు మంత్రులు టూర్ గైడ్లుగా పనిచేస్తున్నారు



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలో ఒక అపరిచితుడు ఉన్నాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఆయనకు 'మల్టిపుల్ పర్సనాలిటీ డిజార్డర్' అనే భయంకరమైన మానసిక రుగ్మత ఉండటంతో ఒకే అంశంపై రోజుకో రీతిలో మాట్లాడుతున్నారని అన్నారు. తెలంగాణ భవన్‌లో గురువారం కేటీఆర్ మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టి నిర్వహించారు. 'పర్సంటేజీల పాలన నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు నోటీసులు అంటూ కాంగ్రెస్ నీచ రాజకీయాలు చేస్తోంది. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుపై కాంగ్రెస్ చేసిన దుష్ప్రచారం సుప్రీంకోర్టు సాక్షిగా తేలి పోయి నిజాలు బయటకు వచ్చాయి. కాళేశ్వరంపై కాంగ్రెస్, బీజేపీ కలసికట్టుగా చేస్తున్న దుష్ప్రచారం కూడా త్వరలో తేలిపోతుంది. కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం

(మిగతా 2వ పేజీలో)



తాగునీటి కోసం

# కృష్ణా జలాల కేటాయింపు

### తెలంగాణకు 10.26, ఏపీకి 4 టీఎంసీలు

### కృష్ణా బోర్డు ఉత్తర్వులు జారీ

హైదరాబాద్ : తాగునీటి అవసరాల కోసం తెలంగాణకు 10.26, ఆంధ్రప్రదేశ్‌కు 4 టీఎంసీల కృష్ణా జలాలను కేటాయిస్తూ కృష్ణా నది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) చైర్మన్ అతుల్ జైన్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ తాగునీటి

(మిగతా 2వ పేజీలో)

# గ్రూప్-2 తుది జాబితా విడుదల

టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అభ్యర్థుల జాబితా

జూన్ 10 వరకు ధ్రువపత్రాల పరిశీలన

గైర్హాజరైతే తదుపరి చాన్స్ లేనట్టే: టీజీపీఎస్సీ



హైదరాబాద్: గ్రూప్-2 ఉద్యోగాలకు అర్హత సాధించిన అభ్యర్థుల తుది జాబితాను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గురువారం విడుదల చేసింది. మొత్తం 783 ఉద్యోగాలకు గాను 777 మంది మాత్రమే ఎంపికయ్యారు. ఇందులో ఇద్దరు స్పోర్ట్స్ కోటా అభ్యర్థులున్నారు. అభ్యర్థుల జాబితాను కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. తుది జాబితాలో అర్హత సాధించిన అభ్యర్థులకు ఈనెల 29 నుంచి జూన్ 10వ తేదీ వరకు ధ్రువపత్రాల పరిశీలన చేపట్టనున్నట్లు టీజీపీఎస్సీ కార్యదర్శి నవీన్ నికొలస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు, ఆ తర్వాత

(మిగతా 2వ పేజీలో)

# అడవిదేవులపల్లి పిహెచ్సి, భవిత కేంద్రం తనిఖీ చేసి వైద్యసేవలపై సంతృప్తికరం

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





మిర్యాలగూడ , మే 22:- (వార్త మిర్రర్) : అడవిదేవులపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ద్వారా సంతృప్తికరమైన వైద్య సేవలు అందిస్తున్నందుకుగాను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిహెచ్సి డాక్టర్, వైద్య సిబ్బందిని అభినందించారు. గురువారం ఆమె అడవిదేవులపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఏఎన్సి రిజిస్టర్, ఓపి రిజిస్టర్, ఈడిడీ క్యాలెండర్, ఏఎన్సీ చెకప్ రిజిస్టర్ అన్నింటిని పరిశీలించి రిజిస్టర్ లన్ని ఎప్పటికప్పుడు నిర్వహిస్తుండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఎలాంటి కేసులు పిహెచ్సికి వస్తున్నాయని? రిఫరల్ హాస్పిటల్ కి ఎక్కడికి పంపిస్తున్నారని? పిహెచ్సి డాక్టర్ జానకిరాములును అడగగా మిర్యాలగూడకు పంపిస్తామని తెలిపారు. గురువారం ఎంత మంది ఓపి వచ్చారని ?అడగగా 35 మంది పేషెంట్లు ఓపి రికార్డు అయిందని తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలో ఉన్న భవిత కేంద్రాన్ని తనిఖీ చేయగా అక్కడ విద్యుత్తు కనెక్షన్ సరిగా లేనందున తక్షణమే విద్యుత్తు సౌకర్యాన్ని కల్పించాలని ఆదేశించారు. అలాగే కిటికీలకు అద్దాలు వేయించాలని, టాయిలెట్లకు అండర్ డ్రైనేజీతో పాటు నిరంతరం నీటి సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతేకాక భవిత కేంద్రంలో ర్యాంపు ఏర్పాటు చేయాలని, ఇంకా ఏమైనా సహాయం అవసరమైతే చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ వెల్లడించారు. తర్వాత జిల్లా కలెక్టర్ స్థానిక తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి ప్రభుత్వ భూములు, అటవీ భూములను సర్వే చేసిన వివరాలతో రిపోర్ట్ పంపించాలని తహసిల్దారు వి.రాగ్యానాయక్ ను ఆదేశించారు. ముఖ్యంగా ఎంజాయ్మెంట్ సర్వే ప్రకారం ఎవరెవరు పట్టా పొజిషన్లో ఉన్నారు ? ఎవరు కబ్జాలో ఉన్నారో పూర్తి వివరాలను సమర్పించాల్సిందిగా ఆమె ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ వెంట ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, మండల ప్రత్యేక అధికారి, డిఎస్ఓ వెంకటేశం, తహసిల్దార్ రాగ్యా నాయక్ ,ఎంఈఓ ఉన్నారు .

# తార్నాకలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

### హాజరైన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి.. పలువురు రాష్ట నాయకులు





సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 22 ....హనుమాన్ జయంతి వేడుకలను తార్నాక లోని గణపతి దేవాలయంలో బండ శివారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆంజనేయుని ప్రత్యేక పూజ లో ముఖ్యఅతిథిగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి , మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేసిన, అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో స్థానికులతో కలిసి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి భోజనం చేశారు. అంతకంటే ముందుగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ తరపున ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. భగవంతుడు ఆంజనేయుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. జయంతి వేడుకలో బండ కార్తీక రెడ్డి మాజీ మేయర్, రాష్ట్ర బిజెపి నాయకుడు మర్రి శశిదర్ రెడ్డి మాజీ మంత్రి, ఎన్ రామచంద్రరావు మాజీ ఎమ్మెల్సీ , బండ చంద్ర రెడ్డి బిజెపి రాష్ట్ర నాయకుడు,ఆనంద్ రాష్ట్ర ఓబిసి అధ్యక్షుడు, గౌతమ్ రావు, భరత్ గౌడ్ జిల్లా అధ్యక్షుడు, యాది రెడ్డి ఆర్ఎస్ఎస్, రాజశేఖర్ రెడ్డి, వెంకటరమణి ,జిల్లా కార్యదర్శి వీరన్న మరియు అన్ని పార్టీల ఇతర ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్‌లో అపరిచితుడు: కేటీఆర్

నియమించిన పీసీ ఘోష్ తన విచారణ పూర్తయిందని, నివేదిక సిద్ధంగా ఉందని చెప్పారు. కానీ తిరిగి కమిషన్ గడువును ఎందుకు పొడిగించారో చెప్పాలి'అని డిమాండ్ చేశారు. కాళేశ్వరం అంశానికి సంబంధించి కేసీఆర్, హరీశ్‌రావుకు నేరుగా నోటీసులు అందినట్లు సమాచారం లేదని కేటీఆర్ తెలిపారు. నోటీసులు అందిన తర్వాత విచారణకు హాజరు కావడంపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని అన్ని బరాజ్‌లను కూలగొట్టి మళ్లీ టెండర్లు పిలవడం ద్వారా 20 నుంచి 30 శాతం కమీషన్లు తీసుకోవాలన్నదే ఈ నోటీసుల వెనుక ఉన్న అసలు ఎజెండా అని ఆరోపించారు.

**రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే..**

రాష్ట్రంలో 500 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే సీఎం అందాల పోటీల్లో తలమునకలై ఉన్నారని కేటీఆర్ విమర్శించారు. అన్నదాతల ధాన్యం వర్షంలో కొట్టుకుపోతుంటే.. రేవంత్ అందాల పోటీలకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. గుల్జార్ హౌస్‌లో అతిపెద్ద అగ్ని ప్రమాదం జరిగితే కనీసం చూడటానికి కూడా వెళ్లని సీఎం.. అందాల పోటీలకు మాత్రం నాలుగు సార్లు హాజరయ్యారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఒక్క రూపాయి కూడా లేదంటూనే అందాల పోటీలకు రూ.200 కోట్లు ఖర్చు పెడుతున్నారని ఆరోపించారు. మంత్రులంతా మిస్‌వరల్డ్ పోటీదారులకు టూర్ గైడ్లుగా మారిపోయారని ఎద్దేవా చేశారు. మిస్ వరల్డ్ పోటీదారులకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం కట్టిన ప్రాజెక్టులను చూపిస్తున్నారని, నిజాంలు, కేసీఆర్ కట్టిన ప్రాజెక్టులు మినహా చూపించేందుకు కాంగ్రెస్ కట్టిన ఒక్క ప్రాజెక్టు కూడా లేకుండా పోయిందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రాజకీయ పార్టీల్లో అభిప్రాయ భేదాలు సహజమని కేటీఆర్ అన్నారు. 'నలుగురు కుటుంబ సభ్యులు ఉన్న ఇంట్లోనే కొన్ని విషయాల్లో అభిప్రాయ భేదాలు వస్తాయి. అలాంటిది లక్షల మంది కార్యకర్తలు ఉన్న పార్టీలో అభిప్రాయ భేదాలు ఉండడం సహజమే. వాటిని పక్కనపెట్టి అధిష్టానం ఎవరికి టికెట్ ఇస్తే వారి గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలి'అని సూచించారు. గురువారం హైదరాబాద్‌లో తనను కలిసిన నిర్మల్ జిల్లా బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు.

### తాగునీటి కోసం

# కృష్ణా జలాల కేటాయింపు

అవసరాల కోసం నాగార్జునసాగర్ కుడి కాలువ ద్వారా ఈనెల 22 నుంచి అంటే గురువారం నుంచే రోజుకు 5,500 క్యూసెక్కుల చొప్పున 4 టీఎంసీలను విడుదల చేయాలని సాగర్ సీఈని ఆదేశించారు. శ్రీశైలం ప్రాజెక్టులో జూలై 31 నాటికి 800 అడుగుల స్థాయిలో నీరు నిల్వ ఉండేలా చూసి.. మిగతా నీటిని విద్యుదుత్పత్తి చేస్తూ సాగర్‌కు తరలించాలని తెలంగాణ ప్రభుత్వానికి సూచించారు. ఉమ్మడి ప్రాజెక్టులైన శ్రీశైలం, నాగార్జునసాగర్‌లలో నీటి లభ్యతను సమీక్షించి.. కేటాయింపులపై బోర్డు చైర్మన్‌కు సిఫార్సు చేసేందుకు ఈనెల 5న హైదరాబాద్‌లో త్రిసభ్య కమిటీ సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశానికి తెలంగాణ ఈఎన్‌సీ హాజరుకాగా, ముందస్తు షెడ్యూలు వల్ల ఏపీ ఈఎన్‌సీ హాజరుకాలేదు. కాగా, రాష్ట్రంలో తాగునీటి అవసరాల కోసం 10.26 టీఎంసీలు కేటాయించాలని తెలంగాణ ఈఎన్‌సీ త్రిసభ్య కమిటీ సమావేశంలో కోరారు. అలాగూ తాగునీటి అవసరాల కోసం పది టీఎంసీలు విడుదల చేయాలని ఈనెల 20న ఏపీ ఈఎన్‌సీ కృష్ణా బోర్డు చైర్మన్‌కు లేఖ రాశారు. శ్రీశైలంలో ఈనెల 5 నాటికి 800 అడుగులకు ఎగువన, సాగర్‌లో 510 అడుగులకు ఎగువన 10.81 టీఎంసీలు మాత్రమే లభ్యతగా ఉన్నాయని తెలంగాణ ఈఎన్‌సీ కృష్ణా బోర్డుకు లేఖ రాశారు. ఇదిలా ఉండగా రెండు రాష్ట్రాల తాగునీటి అవసరాలు తీర్చడానికి శ్రీశైలంలో 800 అడుగుల వరకూ.. సాగర్‌లో 505 అడుగుల స్థాయి వరకూ నీటిని వినియోగించుకోవాలని కృష్ణా బోర్డు నిర్ణయించింది. బుధవారం సాయంత్రానికి శ్రీశైలం ప్రాజెక్టులో 800 అడుగులకు ఎగువన 8.422, సాగర్‌లో 505 అడుగులకు ఎగువన 12.793.. వెరసి మొత్తం 21.215 టీఎంసీలు లభ్యతగా ఉన్నట్లు బోర్డు లెక్కగట్టింది. ఇందులో 4.243 టీఎంసీలు ఆవిరి, ప్రవాహ నష్టాలుపోనూ 16.972 టీఎంసీల్లో తెలంగాణకు 10.26, ఆంధ్రప్రదేశ్‌కు 4 టీఎంసీల చొప్పున బోర్డు కేటాయించింది. కాగా, కేఆర్‌ఎంబీ ఆదేశాలతో ప్రాజెక్టు అధికారులు సాగర్ కుడికాలువకు గురువారం 5,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. రోజుకు 5,500 క్యూసెక్కుల చొప్పున 8 రోజుల పాటు 4 టీఎంసీల నీటిని విడుదల చేయనున్నట్లు అధికారులు తెలిపారు. కుడి కాలువ పరిధిలోని చెరువులు, కుంటలను నింపుకొని తాగునీటి అవసరాలకు వాడుకోవాలని బోర్డు అధికారులు సూచించారు.

# రెండ్రోజులు తేలికపాటి వానలు

### ::: కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు



హైదరాబాద్: అరేబియా సముద్రంలోని దక్షిణ కొంకణ్-గోవా తీర ప్రాంతంలో గురువారం తెల్లవారుజామున అల్పపీడనం ఏర్పడింది. ఇది ఉత్తర దిశగా కదులుతూ మరింత బలపడి శుక్రవారం సాయంత్రానికి వాయుగుండంగా మారే అవకాశమున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ఆ తర్వాత వాయుగుండం మరింత బలపడే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తోంది. దీంతో రానున్న రెండు రోజులు రాష్ట్రంలోని పలుప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉమ్మడి మెదక్ జిల్లాలోని కొన్నిప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదు కావొచ్చని, అదేవిధంగా జగిత్యాల, కామారెడ్డి, మహబూబాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, రంగారెడ్డి, వరంగల్ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షా లు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మిగిలిన ప్రాంతా ల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. మరోవైపు, రానున్న రెండు, మూడు రోజుల్లో నైరుతి రుతుపవనాలు కేరళలో ప్రవేశించేందుకు అనుకూలమైన పరిస్థితులు ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. గురువారం రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో నమోదైన ఉష్ణోగ్రతలు పరిశీలిస్తే... గరిష్ట ఉష్ణోగ్రత నల్లగొండలో అత్యధికంగా 35.5 డిగ్రీల సెల్సియస్, కనిష్ట ఉష్ణోగ్రత మెదక్‌లో అత్యధికంగా 20.3 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 6%-%10 డిగ్రీల సెల్సియస్ తక్కువగా నమోదయ్యాయి. రానున్న రెండు రోజులు కూడా రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 5 డిగ్రీల సెల్సియస్ తక్కువగా నమోదు కావొచ్చని వాతావరణ శాఖ వివరించింది.



# మోత్కూర్ టౌన్ అధ్యక్షుడుగా నామినేషన్ పత్రాలు అందజేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కారుపోతుల వెంకన్న!

వార్తా మిర్రర్ మోత్కూరు మే 22 : మోత్కూర్ మండల కేంద్రంలో నిర్వహించిన అధ్యక్షుల ఎన్నిక ప్రక్రియలో భాగంగా మోత్కూర్ టౌన్ అధ్యక్షుడిగా కారుపోతుల వెంకన్న గౌడ్ నామినేషన్ పత్రాలు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి మరియు అబ్జర్వర్లు పులి అనిల్ కుమార్ ,ధన్వంతరి కు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, జిల్లా కాంగ్రేస్ నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, బీసు శ్రీకాంత్ గౌడ్,అడ్వాకేట్ పర్రెపాటి యుగేందర్,ఆకుల వెంకటేశ్వర్లు, ఎం డి ఆయాజ్,మలిపెద్ది మల్లారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శులు 1) జినుకల కనకయ్య,2) బుషిపాక రమేష్,మహిళ కాంగ్రెస్ కాంగ్రేస్ మండల అధ్యక్షురాలు ముద్దం జయశ్రీ,టౌన్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అన్నెపు పద్మ, కూర్మిళ్ల ప్రమీల,చింత సోమనర్సమ్మ,పల్లెర్ల వెంకన్న,చేతరాసి వీరస్వామి, కస్తూరి వీరస్వామి,యూత్ కాంగ్రేస్ మండల ఉపాధ్యక్షుడు అవిశెట్టి కిరణ్,మెంట నగేష్,మెంట సురేష్, బొల్లెపల్లి శ్రావణ్,అన్నెపు సతీష్,గొలుసుల కొండయ్య, అలకుంట్ల శ్రీను,దొండ శ్రీశైలం,గొలుసుల అవిలయ్య పాల్గొన్నారు.



# పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలి శ్రీరామ్ శివకుమార్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 22.... సికింద్రాబాద్ నియోజకవర్గం మెట్టుగడ్డ, అడ్డగుట్ట, తార్నాక డివిజన్లలో బూత్ స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా వచ్చిన కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, సిద్దేశ్వర్ సికింద్రాబాద్ ఎమ్మెల్యే కంటెస్టెంట్, ఇంచార్జ్ ఆదం సంతోష్ కుమార్ ఈ కార్యక్రమానికి హాజరైన డివిజన్ స్థాయి అధ్యక్షులు వారితోపాటు తార్నాక డివిజన్ అధ్యక్షులు బ్రహ్మాజీ, మాజీ ఎన్ ఎస్ యు ఐ సికింద్రాబాద్ అధ్యక్షుడు కిషోర్ యాదవ్ , తార్నాక డివిజన్ యూత్ అధ్యక్షుడు అనిరుద్, కార్యకర్తలు వారితోపాటు కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శ్రీరామ్ శివకుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మిస్ 'కళలు'.. అదుర్స్

రోగులను కాపాడే సీసీఆర్ ఎలా చేయాలో వినూత్నంగా ప్రదర్శించి వేల్స్ కంటెస్టెంట్ తన వైద్య వృత్తి గొప్పదనాన్ని చాటారు. గురువారం సాయంత్రం శిల్పారామాన్ని సందర్శించిన అనంతరం మిస్‌వరల్డ్ పోటీదారులు పక్కనే ఉన్న ఇందిరా మహిళా శక్తి బజారును సందర్శించారు. ఈ సందర్భంగా సింగరేణి సేవా సమితి స్వయం ఉత్పత్తిదారుల వస్తు విక్రయశాలను కూడా వారు తిలకించారు. వివిధ ప్రాంతాల నుంచి సింగరేణి సేవా సమితిలో శిక్షణ పొందిన మహిళలు తయారుచేసిన బ్యాగులు, చేతి పర్సులు, మగ్గం వర్క్ చేసిన దుస్తులను పరిశీలించి, ఇవి చక్కగా ఉన్నాయంటూ ప్రశంసలు కురిపించారు.

# బీఆర్‌ఎస్‌లో కవిత లేఖ కలకలం

నాయకులు, కార్యకర్తలు కోరుకున్నారు. పోలీసులను హెచ్చరించడంపై మంచి స్పందన వచ్చింది. తెలంగాణ తల్లి విగ్రహం, తెలంగాణ గీతం మార్చడంపై మీరు స్పందిస్తారని అనుకున్నారు. వక్ఫ్ బిల్లు, బీసీలకు 42శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ మీద మాట్లాడితే బాగుండేది. బీజేపీపై మీరు రెండు నిమిషాలు మాత్రమే మాట్లాడటంతో భవిష్యత్తులో బీజేపీతో పొత్తు పెట్టుకుంటారనే ఊహాగానాలకు తావు ఇచ్చినట్లు అయింది. బీజేపీతో ఇబ్బంది పడిన తాను కూడా ఇదే అంశాన్ని కోరుకున్నా. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్‌పై నమ్మకం కోల్పోయిన వారు బీజేపీ మనకు ప్రత్యామ్నాయమవుతుందని అనుకుంటున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీ చేయకపోవడంతో బీజేపీకి మనం సాయం చేశామనే కోణాన్ని కాంగ్రెస్ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లింది. జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే స్థాయి వ్యక్తులు కూడా మిమ్మల్ని కలవడం సాధ్యం కావడం లేదనే అభిప్రాయంతో ఉన్నారు. దయచేసి అందరికీ చేరువకండి.

# గ్రూప్-2 తుది జాబితా విడుదల

మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఈ పరిశీలన కొనసాగుతుంది. పెండింగ్ ధ్రువపత్రాల సమర్పణకు జూన్ 11వ తేదీని కమిషన్ రిజర్వ్ చేసింది. నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ సమీపంలో ఉన్న సురవరం ప్రతాపరెడ్డి యూనివర్సిటీ (పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ)లో ధ్రువపత్రాల పరిశీలన జరుగుతుందని టీజీపీఎస్సీ వెల్లడించింది. అభ్యర్థుల హాల్‌టికెట్ నంబర్ల వారీగా పరిశీలన షెడ్యూల్‌ను ఈనెల 26న వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతామని తెలిపింది. అభ్యర్థులు పూర్తిస్థాయి సర్టిఫికెట్లతో హాజరు కావాలని, ఏవైనా కారణాలతో పరిశీలనకు గైర్హాజరైతే తదుపరి అవకాశం ఉండదని స్పష్టం చేసింది. ఉద్యోగాలకు అభ్యర్థులు తగ్గితే (షార్ట్‌ఫాల్) తదుపరి మెరిట్ నుంచి ఎంపిక చేసి పరిశీలన ప్రక్రియ పూర్తి చేస్తామని వివరించింది. ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియకు సమాంతరంగా వెబ్ ఆప్షన్ల ప్రక్రియ జరుగుతుంది.

**2022లో నోటిఫికేషన్**

గ్రూప్-2 సర్వీసులకు సంబంధించి 18 కేటగిరీల్లో 783 ఉద్యోగాల భర్తీకి టీజీపీఎస్సీ 2022 డిసెంబర్ 29న నోటిఫికేషన్ జారీ చేసింది. 2023 జనవరి 18నుంచి ఫిబ్రవరి 16వ తేదీ వరకు... దాదాపు నెలరోజుల పాటు ఆన్‌లైన్ పద్ధతిలో దరఖాస్తులు స్వీకరించింది. 5,51,855 మంది దరఖాస్తు చేసుకోగా పరీక్షలు దాదాపు మూడుసార్లు వాయిదా పడ్డాయి. చివరకు గతేడాది డిసెంబర్ 15, 16 తేదీల్లో.. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో ఏర్పాటు చేసిన 1,368 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించింది. అయితే 2,49,964 మంది అభ్యర్థులు మాత్రమే నాలుగు పేపర్లు రాశారు. అయితే 777 మంది మాత్రమే ఉద్యోగాలకు ఎంపికయ్యారు.







# నాటిన మొక్కల పరిరక్షణకు మహిళలు సహకరించాలి

## మున్సిపల్ కమిషనర్ యూసుఫ్

మిర్యాలగూడ మే 22:- (వార్త మిర్రర్) : నాటిన మొక్కల పరిరక్షణకు మహిళలు సహకరించాలని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ కోరారు. గురువారం మిర్యాలగూడ మున్సిపాలిటీలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన అమృత్ 2.0 కార్యక్రమంలో భాగంగా చైతన్యనగర్ లో ఉన్న పందిర్లపల్లి చెరువు వద్ద ఉమెన్స్ ఫర్ ట్రీ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ యూసఫ్ మాట్లాడుతూ చెరువు కింద ఉన్న సంఘ సభ్యులచే మొక్కలు నాటడం వాటి సంరక్షణ ఆవశ్యత, విధానం గురించి తెలిపారు. చెరువులు కుంటల వద్ద మొక్కలు నాటాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, మెప్మా డీఎంసీ శివాజీ, టిఎంసి పి.బక్కయ్య, కమ్యూనిటి ఆర్గనైజర్, రిసోర్స్ పర్సన్లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళలు చైతన్యమై సంఘటితం కావాలి

## మహిళా సమాఖ్య, సిపిఐ నాయకులు దుర్గమ్మ, పద్మ




మిర్యాలగూడ, మే 22 :-( వార్త మిర్రర్) : మహిళలు వంటింటికే పరిమితం కాకుండా నేడు చైతన్యమైన సమాజం కోసం సంఘటితమై మహిళల పట్ల జరుగుతున్న దాడులను ఎదిరించేందుకు పోరాట మార్గం లో నడుచుకోవాలని భారతీయ మహిళా సమైక్య నియోజకవర్గ అధ్యక్షురాలు దాసర్ల దుర్గమ్మ ప్రధాన కార్యదర్శి ఎర్రబోతు పద్మ అన్నారు. గురువారం మిర్యాలగూడ కేంద్రంలోని ఎన్ఎస్పి క్యాంపు సిపిఐ కార్యాలయంలో నియోజకవర్గ మహిళా సమైక్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మహిళా సమైక్య అధ్యక్షురాలు దాసర్ల దుర్గమ్మ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహిళలను ఉద్దేశించి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన అన్ని హామీలను భేషరతుగా అమలు చేయాలని వారు అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో మహిళలపై అనేక దాడులు చేస్తూ అత్యాచారాలకు గురైన అన్నారు. నియోజకవర్గ మహిళా సమాఖ్య అధ్యక్షులు దాసర్ల దుర్గమ్మ, ప్రధాన కార్యదర్శి ఎర్రబోతు పద్మ మాట్లాడుతూ భారతీయ మహిళా సమైక్య గ్రామ గ్రామాన మహిళలను చైతన్యం చేసినందుకు కృషి చేస్తుందని అందుకు మహిళలు సహకరించాలని కోరారు. 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో స్త్రీ జాతిని ఇంకా అవమానాలకు గురి చేస్తూ మానభంగం, అత్యాచారాలు చేసి చంపడం ఘోర%శీ% అన్నారు. మహిళలు తలుచుకుంటే ప్రభుత్వాలు కూలిపోవడం ఖాయమని గ్రామాలలోనే మహిళలు సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు స్వేచ్ఛ స్వతంత్రాలు రక్షణ చట్టాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి ఎస్కె షమీం, సహాయ కార్యదర్శి ఎర్రమధ సులోచన, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ గుమ్మకొండ అంజమ్మ, కార్యవర్గ నాయకురాలు మచ్చ శైలజ, దామరచర్ల సిపిఐ సహాయ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం బోధించే ఉపాధ్యాయులు

# వృత్యంతర శిక్షణ ద్వారా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి





మిర్యాలగూడ మే 22బీ- (వార్త మిర్రర్) : మిర్యాలగూడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఐదు రోజుల ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణను గురువారం డిఆర్పీ నూనె సుదర్శన్ సందర్శించి ఉపాధ్యాయులు అందరూ తరగతి గదిలో ఆంగ్ల భాష బోధన చేయడంలో సలహాలు సూచనలు అందించారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఇంగ్లీష్ మీడియంలో బోధన జరుగుతుంది కాబట్టి ఉపాధ్యాయులు ఆ దిశగా తమ నైపుణ్యాలను పెంపొందించుకొనే విధంగా శిక్షణలు నిర్వహిస్తున్నారని తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థులు కూడా చాలా సులభంగా ఆంగ్ల భాష నేర్చుకొనే విధంగా బోదనాభ్యసన ప్రక్రియలు ఉండాలని కోరారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎల్.బాలు నాయక్, ఆర్పీలు గులాం అహ్మద్, మక్బూల్ అహ్మద్, మచ్చ రఘు, సాగరయ్య, సైది రెడ్డి, తులసిరాం, అంబటి శ్రీను, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# చేయూత పథకం పెన్షన్లు సక్రమంగా పంపిణీ చేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




మిర్యాలగూడ, మే 22:- (వార్తమిర్రర్) : వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం చేయూత పథకం కింద పంపిణీ చేస్తున్న పెన్షన్లలో ఎలాంటి అక్రమాలు చోటు చేసుకోకూడదని, ఒకవేళ ఎవరైనా అక్రమాలకు పాల్పడినట్లు దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. గురువారం నల్గొండ జిల్లా, మిర్యాలగూడ కళాభారతి మినీ రవీంద్రభారతిలో చేయూత పథకంపై నిర్వహించిన డివిజన్ స్థాయి సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ రకాల పెన్షన్లకు సంబంధించి ఎంపీడీఓలు, పంచాయతీ సెక్రటరీల లాగిన్లలో ఉన్న వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఆదేశించారు. అనారోగ్యం కారణంగా మంచానికి పరిమితమైన వారు, వివిధ కారణాలతో బయోమెట్రిక్ పడని వారికి మాత్రమే పంచాయతీ కార్యదర్శులు వారి బయోమెట్రిక్ ద్వారా పెన్షన్లు చెల్లించాలని, శాశ్వతంగా వలస వెళ్లినవారు, ఇతరుల పెన్షన్లను పిఎస్ల బయోమెట్రిక్ ద్వారా పెన్షన్లను డ్రా చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మూడు నెలలకు మించి శాశ్వతంగా వలస వెళ్లినవారు, అలాగే చనిపోయిన వారు ఇతర కేసులకు సంబంధించిన పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆన్లైన్లో అప్డేట్ చేయాలన్నారు. ప్రత్యేకించి వృద్ధాప్య పెన్షన్లలో చనిపోయిన వారి పేర్లను ఒకటికి రెండుసార్లు పరిశీలించి ఆన్లైన్ లో జాబితా నుండి తొలగించాలని, ఒకవేళ ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినట్లు ఉంటే స్పష్టంగా పేర్కొనాలని



ఆదేశించారు. జిల్లాలో సుమారు 29 వేల పెన్షన్లు శాశ్వతంగా వలస వెళ్లిన వారి జాబితాలో ఉన్నాయని, వాటన్నింటిని గత నెల నుండి క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి చనిపోయిన, వలస వెళ్లిన పేర్లను తొలగించడం, చనిపోయిన వారి స్థానంలో వారి భార్య లేదా భర్తకు పెన్షన్ ఇవ్వడం వంటివి చేసిన తర్వాత ఈ సంఖ్య రెండువేలకు వచ్చిందని కలెక్టర్ తెలిపారు .ఈ వివరాలన్నింటినీ ఎంపీడీఓలు, పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో అప్డేట్ చేయాలని ఆదేశించారు. గ్రామాలలో తప్పనిసరిగా మరణ రిజిస్టర్ ను నిర్వహించాలని చెప్పారు. రానున్న మూడు రోజులు రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శులు పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, రానున్న సీజన్లో వనమహోత్సవం కింద మొక్కలు నాటేందుకు స్థలాలను గుర్తించడంతో పాటు, మొక్కలను పెంచాలని, మీఇందుకు సంబంధించి 2025- 26 సంవత్సరానికి గాను కార్యచరణ ప్రణాళిక రూపొందించి సమర్పించాలని ఆదేశించారు. నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు టాయిలెట్లను మంజూరు చేయడం జరుగుతుందని, అలాగే ప్రతి ఇంట్లో, ప్రతి ప్రభుత్వ సంస్థలో సోక్ పిట్ నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. అవగాహన సదస్సులో చేయూత పెన్షన్ల అర్హత, నియమ నిబంధనలు, పెన్షన్ల పంపిణీలో పంచాయతీ కార్యదర్శుల పాటించాల్సిన నియమాలు, ఆథెంటికేషన్ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఇన్చార్జి అదనపు కలెక్టర్ (రెవెన్యూ), మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, రాష్ట్ర సెర్ప్ కార్యాలయ సోషల్ సెక్యూరిటీ పెన్షన్ల పంపిణీ సంచాలకులు గోపాలరావు, ఇన్చార్జి జెడ్పి సీఈఓ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# జాన్సన్ గ్రామర్ స్కూల్ వద్ద ముంపు సమస్యను త్వరలో పరిష్కరిస్తాం

నాచారం, మే 22 ( వార్తమిర్రర్): జాన్సన్ గ్రామర్ స్కూల్ వద్ద ముంపు సమస్య త్వరలో పరిష్కరిస్తామని కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తెలిపారు. 9 సంవత్సరాల కాలంలో నాచారంలో దాదాపుగా అన్ని ముంపు ప్రాంతాలలో డ్రైనేజీలు ఏర్పాటు చేయడం జరిగింది. వర్షపునీటి డ్రెయిన్లు ఏర్పాటు చేయడం జరిగింది. కేవలం జాన్సన్ గ్రామర్ స్కూల్ వద్ద చిన్న వర్షము వచ్చిన మోకాలలోతో నీళ్లు నిలిచి ఉంటున్నాయి. ఈ సమస్య పరిష్కరించడానికి చాలా ప్రయత్నాలు చేయడం జరిగింది. కానీ లెవెల్ సమస్య వల్ల ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేకపోవడం జరిగింది. తొందరలోనే ఈ సమస్యకు పరిష్కారం దిశగా పనులు చేయిస్తామని సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని కార్పొరేటర్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈఈ నాగేందర్, డిఈ బాలకృష్ణ, ఏఈ లు కీర్తి, వినీత్, వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ బారాస నాయకులు సాయిజెన్ శేఖర్, భూపాల్ రెడ్డి మరియు రాంబాబు, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ అధికారుల ఫోన్ నెంబర్ల మార్పు

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : విద్యుత్ శాఖ అధికారుల ఫోన్ నెంబర్లు మారినట్లు, ప్రజలు దీన్ని గమనించాలని మాదాపూర్ ఏ ఈ. సుధీర్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. -8712468968, ఏ డి ఈ. ఆపరేషన్ జూబ్లీహిల్స్ 8712468951, ఫ్యూజ్ ఆఫ్ కాల్ మాదాపూర్ ప్రాంతం 8712469024



# మియాపూర్‌లో హనుమాన్ జయంతి వేడుకలలో పాల్గొన్న ప్రముఖులు

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : మియాపూర్ డివిజన్‌లోని మియాపూర్ విలేజ్ లో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం లో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభిషేకం మరియు పూజ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి,తర్వాత, అన్నసమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అత్యంత శోభాయమానంగా జరిగిన కార్యక్రమంలో మియాపూర్ కి చెందిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బండారు రామచందర్ ముదిరాజ్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్, దోర్నాల రవికుమార్ గౌడ్, సాంబ శివరావు, వీరమల్ల ప్రవీణ్ గౌడ్, బాబు గౌడ్, ఎల్లెంకి శ్రీనివాస్ గౌడ్, బండి రామకృష్ణ గౌడ్ లు పాల్గొన్నారు. ఆలయనిర్వాహకులు, సంఘ సేవకులు, పుర ప్రముఖులు రాచమల్ల ఓం ప్రకాశ్ గౌడ్, రాచమల్ల కృష్ణ పటేల్ వారికి స్వామి సన్నిధిలో ఆశీర్వచనాలు అందించి శాలువాల తో సత్కరించారు. సేవా భావనతో కూడిన సామాజిక ఐక్యతకు ప్రాధాన్యతనిచ్చారు.ఈ కార్యక్రమము లో కిరణ్, వినోద్, కమలాకర్ మరియు ఇతర ప్రముఖులు హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.



# హనుమాన్ పూజలో పాల్గొన్న బీజేపీ శ్రేణులు

మియాపూర్ వార్త మిర్రర్ : మియాపూర్ లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం లో రాచమళ్ళ కృష్ణ గౌడ్ మరియు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీజేపీ సీనియర్ నాయకులు నాగుల్ గౌడ్ ఆహ్వానం మేరకు బీజేపీ సీనియర్ నాయకులు, మియాపూర్ డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, మాజీ అధ్యక్షులు మాణిక్ రావు, గుండె గణేష్ ముదిరాజ్, మన్నే సురేష్ ముదిరాజ్, శ్రీను, కొంచె శివరాజ్ ముదిరాజ్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.




# నందిని- రితీష్ నూతన పట్టు వస్త్ర అలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న అక్కనపల్లి వీరయ్య

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : కొండాపూర్ శ్రీరామ్ నగర్ కాలనీలో పోలీస్ క్వార్టర్ లో మర్రిపల్లి సింహాద్రి-హైమ కుమారుడు రితీష్, కుమార్తె నందిని లా నూతన పట్టు వస్త్ర అలంకరణ మహోత్సవంలో పాల్గొని చిన్నారులని ఆశీర్వదించిన, అక్కనపల్లి వీరయ్య, కొలిని పాక పరమేష్, సిద్ధులు, అక్కనపల్లి జగన్, అక్కనపల్లి నాని, అక్కనపల్లి లింగం, చిన్నారుల నూతన పట్టు వస్త్ర అలంకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు

# సంస్థాన్‌లో శోభాయమానంగా హనుమాన్ జయంతి వేడుకలు

## హనుమ జీవితమే వ్యక్తిత్వ వికాసం-శ్రీశ్రీ శంకరనంద స్వామి





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శ్రీ శంకరానంద స్వామి సారాధ్యంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలను శోభాయమానంగా ఘనంగా నిర్వహించడం జరిగింది. స్వామివారికి అభిషేకం నిర్వహించి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా శ్రీ శ్రీ శంకరానంద స్వామి మాట్లాడుతూ హనుమ సమున్నతమైన ఆలోచన విధానం, అసాధ్యాన్ని సుసాధ్యంచేసే తెగువ, కార్య దక్షత, భయాన్ని, నిరాశ నిస్పృహాలకు దరిచేరినివ్వని మహాశక్తి వీర హనుమాన్ అని అన్నారు,ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది, రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదు

## రైతుల విషయంలో రాజకీయాలు చేయడం సరికాదు

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్





వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 22 : జగిత్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం రోజున వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొన్నారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ..జగిత్యాల జిల్లాలో 428 వడ్ల కొనుగోలు కేంద్రాల ద్వారా ఈ రోజు వరకు 65,554 మంది రైతుల నుండి 3.88 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, దీనికి గాను 723.46 కోట్ల రూపాయలను 54132 మంది రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని, మిగిలిన రైతులకు కూడా డబ్బులు జమ చేస్తామని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో రైతులు తమ వడ్లు ఎప్పుడూ కొనుగోలు చేస్తారో అని పడిగాల్పులు కాయల్సిన పరిస్థితి ఉండేదని, కానీ మన ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత మద్దతు ధరతో గ్రేడ్ ఏ రకానికి క్వింటాల్ కు 2320 రూపాయలు, సాధారణ రకానికి 2300 రూపాయలు, సన్న రకాలకు 5వందల బోనస్ లు అదనంగా చెల్లించి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని, కొనుగోలు కేంద్రాల వద్ద ఇంకా 15 శాతం వడ్లు కొనుగోలుకు సిద్ధంగా ఉన్నాయని, నిన్నటి నుండి కురుస్తున్న అకాల వర్షాలకు ధాన్యం తడవడం జరిగిందనీ, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, మిగిలిన ఆ 15 శాతం వడ్లను కూడా హామలీల సంఖ్యను పెంచి కొనుగోళ్ళు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందని, గత ప్రభుత్వ పాలకులు రైతుల గురించి పట్టించుకోలేదని, గతంలో మంత్రిగా వ్యవహరించిన కొప్పుల ఈశ్వర్ వద్దకు రైతులు వెళ్ళి మిల్లర్లు కటింగ్ పేరుతో దోచుకుంటున్నారు అని విన్నవించినా వెళ్లి మిల్లర్లతో మాట్లాడుకోవాలని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం జరిగిందని, కానీ మన ప్రభుత్వంలో ఎక్కడ రైతులకు ఇబ్బందులు కలిగించకుండా, ఎక్కడ కటింగ్ లేకుండా పూర్తిగా పారదర్శకతతో జిల్లా అధికారుల పర్యవేక్షణలో ధాన్యం కొనుగోలు చేపట్టడం జరుగుతుందని, రైతుల విషయంలో రాజకీయాలు చేయడం సరికాదని, గత ప్రభుత్వంలో రైతులుకు ట్రక్ షీట్లు, ధర్మ కంట రసీదులు ఇలాంటివి ఇచ్చేవారు కాదని, ఒక సంచికి 6 నుండి 9 కిలోల వరకు కటింగ్ చేసేవారని, కానీ మా ప్రభుత్వంలో నిబంధనలకు అనుగుణంగా పూర్తిగా అధికారుల పర్యవేక్షణలో ధాన్యం కొనుగోలు చేపట్టడం జరుగుతుందని, ఇంకా ఎక్కడైనా కొనుగోలు కేంద్రాల ఏర్పాటు విషయంలో కూడా ఆ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వం స్థలంలో కేంద్రాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని, రానున్న రోజుల్లో కూడా విత్తనాలు, ఎరువుల సరఫరాలో జాప్యం కాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# రాజీవ్ యువ వికాసం ఎంపికలో తెలంగాణా ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వాలి

మిర్యాలగూడ ,మే 22:- (వార్త మిర్రర్) : రాజీవ్ యువ వికాసం ఎంపికలో తెలంగాణా ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణా ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మిర్యాలగూడ పట్టణ ఫోరం అధ్యక్షులు నల్లగంతుల నాగభూషణం కోరారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల ప్రకారం గురువారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డికి (బిఎల్ఆర్) పోరమ్ ఆద్వర్యంలో వినతి పత్రం అందజేశారు.మలిదశ, తొలి దశ ఉద్యమంలో తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో చురుగ్గా పాల్గొని జైలు జీవితం గడిపిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.వచ్చే నెల 2న ఎంపిక చేయనున్న రాజీవ్ యువ వికాసం జాబితాలో మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఎంపిక చేయడంతో పాటు గృహ నిర్మాణం,సంక్షేమ పథకాల అమలులో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం నాయకులు మారం శ్రీనివాస్,మాలోత్ దశరథ్ నాయక్, డాక్టర్ రాజు,మలిదశ ఉద్యమకారుడు కిష్టయ్య, దాశరాజు జయరాజు, చేగొండి మురళీ యాదవ్,కొత్తపల్లి సైదులు, శ్రీధర్,బెజ్జం సాయి తదితరులు పాల్గొన్నారు.






## శ్రీరామ్ నగర్ లో బ్లూ ఓసియన్ ఆఫీస్ ను ప్రారంభించిన చాంద్‌పాషా

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం లో గల కొండాపూర్ డివిజన్ శ్రీరామ్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన బ్లూ ఓసియన్ ఆఫీస్ ను ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా, బ్లూ ఓసియన్ సీఈఓ మహమ్మద్ మొయినుద్దీన్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా షేక్ చాంద్ పాషా మాట్లాడుతూ బ్లూ ఓసియన్ వారు కొత్తగా పాస్ పోర్ట్, వీసా, ఆన్ లైన్ లో ఫ్లైట్ టికెట్స్, ట్రైన్ టికెట్స్, బస్ టికెట్స్ తదితర సేవలు అందించడానికి వారు కాలనీలో ఆఫీస్ పెట్టడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. కావాల్సిన వినియోగ ధారులు ఆఫీసుల చుట్టూ తిరగకుండా నేరుగా వీరి దగ్గరికి వెళ్లి వీసా కు అప్లై చేసుకోవచ్చని అదేవిధంగా ఇతర సేవలు ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి యాదవ్, త్రిలోక్ రామ్, శ్రీనివాస్ చౌదరి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## న్యూ సన్ షైన్ డ్రైక్లీనింగ్ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ మే 22 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలోని డిండి రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన న్యూ సన్ షైన్ డ్రైక్లీనింగ్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, షాప్ ను ప్రారంభించి,షాప్ యజమానికి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్.అనంతరం ఎమ్మెల్యే బాలు నాయక్ ను షాప్ యజమానులు మహేష్,ప్రశాంత్ లు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్, పీఏసిఎస్ చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యునూస్,మాజీ ఎంపీపీలు ఏడ్పుల గోవింద్ యాదవ్, బిక్కు నాయక్,నాయకులు మాల్ రెడ్డి రవీందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, యువ నాయకులు మెడ సైదులు, సుభాష్ నాయక్,ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,విశ్రాంతి ఉద్యోగుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అసదుద్దీన్ ఓవైసీకి భారత రాజ్యాంగం పట్ల, చట్టాల పైన గౌరవం లేదు

**::: పాలకూరి రవి గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి బిజెపి ఓబీసీ మోర్చా**



నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి : పేద ముస్లింల అభివృద్ధి కొరకు పార్లమెంటులో వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపబడిన తరువాత పార్లమెంటు సభ్యులగా ఉన్నటువంటి అసదుద్దీన్ ఓవైసీ మతపరమైన విద్వేషాలు రెచ్చగొట్టడానికి, ప్రజల మధ్యలో చిచ్చు పెట్టడానికి వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా సమావేశాలు నిర్వహిస్తూ భారత రాజ్యాంగం పట్ల పార్లమెంటులో ఆమోదింపబడిన చట్టాలను అగౌరవపరచడానికి పూనుకున్నాడని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పాలకూరి రవి గౌడ్ విమర్శించారు. ఈ సందర్భంగా రవిగౌడ్ మాట్లాడుతూ.. చట్టాలను గౌరవించకపోవడం ద్వారా, సమాజంలో భద్రతకు ముప్పు ఏర్పడుతుంది అని, ఎందుకంటే చట్టాలు ప్రజలకు భద్రతను కల్పిస్తామని , భారత రాజ్యంగబద్ధంగా అమలైన చట్టాలకు కట్టుబడి ఉండాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడికి ఉండాలని రవి గౌడ్ సూచించారు. నల్గొండ పట్టణంలో నిర్వహించిన సమావేశంలో వక్ఫ్ బోర్డ్ కి ఎన్ని ఆస్తులు ఉన్నాయి వాటి వలన ఎంత ఆదాయం వస్తుంది, ఎంత ఆదాయం సొంతం అవుతుంది అన్న విషయాన్ని ప్రజలకు ఎందుకు వివరించలేదని కోరారు. వక్ఫ్ బోర్డ్ కు సంబందించిన భూములను ప్రథమభాగాన్ని ఓవైసీ సోదరులే అనుభవిస్తున్నారు అని రవిగౌడ్ తెలిపారు.. వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు ద్వారా ఓవైసీ సోదరుల బాగోతం బయటకు వస్తుందనే భయంతోనే ముస్లిం సమాజాన్ని ఉదరగొడుతున్నాడు అని అన్నారు. వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు ద్వారా దేశంలో ఉన్న పేద ముస్లింలకు మంచి జరుగుతుంది అని అలాగే సామాన్య ప్రజలకు కూడా న్యాయం జరుగుతుంది అని ఈ విషయం పై ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రవిగౌడ్ తెలిపారు.



## అంగరంగ వైభవంగా శ్రీ గంగాదేవి సహిత శివపార్వతుల కల్యాణం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 22 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామములో పెద్ద చేరువు కట్టపైన కొలువుదిరిన శ్రీ గంగాదేవి సహిత శివపార్వతుల కల్యాణం పండితులు చేరుకు మహేశ్వర శర్మ అధ్వర్యములో అంగరంగ వైభవముగా నిర్వహించారు. మహిళలు అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించి తమ మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం మందిరం నిర్మాణం చేసిన మేస్త్రి కి చంద్ర ప్రకాశ్ నగదు బహుమానం చేశారు. ఈ కార్యక్రములో గంగపుత్ర సంఘం అధ్యక్షులు కామని రాజేశం, మాసాపట రమేశ్, మల్లయ్య, చంద్ర ప్రకాశ్, నర్సరెడ్డి, నరేశ్ కుమార్, రాజం, చిన్న రాజం, గంగ నర్సయ్య, నడిపి నర్సయ్య, హరీశ్, ప్రభాస్, అరవింద్, రాజు, అజయ్, విజయ్, చిన్న పిల్లలు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## కుర్మపల్లి లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 22 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని కుర్మపల్లి లో గురువారం రోజున గ్రామ పంచాయతీ ఆవరణ లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డా. పి.అరుణ్ కుమార్ మాట్లాడుతూ యూరియా వాడకాన్ని మోతాదుకు మించి వాడకూడదని రైతులకి సూచించారు. అలాగే పంట నష్ట పరిహారం మరియు పంట మార్పిడి గురించి రైతులకు అవగాహన కల్పించారు. డా. జి. ప్రజ్ఞ మాట్లాడుతూ రైతులు నాణ్యమైన విత్తనాలను ఉపయోగించి అధిక దిగుబడులు సాధించవచ్చని రైతులకు సూచించారు. డా. బి . రాణి మాట్లాడుతూ సేంద్రియ ఎరువులు, నేల ఆరోగ్యం పరిరక్షణ గురించి రైతులకు వివరించారు. రైతులు కూడా తమ అనుభవాలను, సమస్యలను శాస్త్రవేత్తలతో పంచుకున్నారు.ఈ 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, దీని ద్వారా వారు నూతన వ్యవసాయ పద్ధతులను తెలుసుకొని తమ దిగుబడులను పెంచుకోవడానికి అవకాశం ఉంటుందని పాల్గొన్న రైతులు అభిప్రాయపడ్డారు. ఈ కార్ర్యమంలో వ్యవసాయ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ పి.అరుణ్ కుమార్, బి. రాణి మరియు డా.జి. ప్రజ్ఞ, ఏ ఈ ఓ సృజన, విద్యార్థులు, గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 12 ఎస్సీ గురుకుల జూనియర్ కళాశాలల మూసివేత నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి

**::: పాలడుగు నాగార్జున, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి**



మిర్యాలగూడ, మే 22 :-( వార్త మిర్రర్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనాలోచితంగా తీసుకున్న నిర్ణయం సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల లను రాష్ట్రవ్యాప్తంగా 12 కళాశాలలను మూసివేయాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కే వి పి ఎస్) జిల్లాప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకుల జూనియర్ కళాశాలలో విద్యార్థులు లేరని సాకుతో జూనియర్ కళాశాల మూసివేయడం హేయమైన చర్య అని అన్నారు. ప్రభుత్వం అడ్మిషన్ల ప్రక్రియ జాప్యం వల్లనే గురుకుల జూనియర్ కళాశాలలో విద్యార్థులు చేరలేకపోతున్నారని అన్నారు. కళాశాలలో అడ్మిషన్లు విద్యా సంవత్సరం ప్రారంభంలో నే తక్షణ ప్రవేశాల విధానం అమలు చేయడం లేదని అన్నారు.దీని వలన ప్రైవేట్ కాలేజీలకు విద్యార్థులను దోచుకునేందుకు అవకాశం కల్పిస్తున్నారని అన్నారు. విద్యార్థులు లేరనే సాకు అసంబద్ధమైన్నాదని అన్నారు. బహిరంగ విచారణ కు సిద్ధామా అన్నారు. అడ్మిషన్లు జాప్యం చేయడం వలన గురుకుల జూనియర్ కళాశాలలో అడ్మిషన్ విద్యార్థులు పొందలేకపోతున్నారని అన్నారు. గురుకులల్లో జూనియర్ కళాశాలను మూసి వేయడం వల్ల పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా 12 జూనియర్ కళాశాల మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

# అకాలవర్ష బాధిత రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి

**తడిసిన ధాన్యాన్ని సంపూర్ణంగా ప్రభుత్వమే కొనాలి..**

**వంగ రవి యాదవ్ -వరంగల్ జిల్లా ఇంచార్జి బీసీ రాజ్యాధికార సమితి**

**మార్కెట్ యార్డుకు చేరిన పంటను పరిరక్షించే భాధ్యత ప్రభుత్వానిదే**

**దాసు సురేశ్ , వ్యవస్థాపక అధ్యక్షులు - బీసీ రాజ్యాధికార సమితి**






వరంగల్ జిల్లా వార్తా మిర్రర్ ప్రతినిధి : అకాల వర్షాల కారణంగా రైతులు మార్కెట్ యార్డ్ లో ఆరబోసిన ధాన్యం కొట్టుకుపోవడం, మొలకెత్తడం జరిగిందని బీసీ రాజ్యాధికార సమితి వరంగల్ జిల్లా ఇంచార్జి వంగ రవి యాదవ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు..వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ ఆదేశాల మేరకు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కార్యదర్శికి విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు..బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ హైదరాబాద్ లోని కేంద్ర కార్యాలయం నుండి నర్సంపేట రైతులకు తాము అండగా నిలుస్తామని తెలిపారు..మార్కెట్ యార్డుకు చేరిన పంటను పరిరక్షించే భాధ్యత ప్రభుత్వానిదేనన్నారు.. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు నష్ట పరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. సరైన సమయానికి ధాన్యాన్ని నింపడానికి బస్తాలు అందివ్వకపోవడం వలన, సరైన ,హమాలి వ్యవస్థ అందుబాటులో లేకపోవడం వలన చాలామంది రైతులు అకాల వర్షాల వల్ల ఆరుగాలం ఇంటిల్లిపాది కష్టపడి పండించిన పంటను అమ్ముకోలేక,పెట్టిన పెట్టుబడి తిరిగి పొందలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడాల్సిన దయనీయ పరిస్థితులు తలెత్తుతున్నాయని వంగ రవి యాదవ్ మండి పడ్డారు..ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని వర్షాల వలన నష్టపోయిన ప్రతీ రైతు పంటను ఎలాంటి షరతులు లేకుండా మద్దతు ధర కేటాయించి కొనుగోలు చేసి రైతు ఖాతాలో డబ్బులు జమ చేయవలసిందిగా కోరారు. ప్రభుత్వ స్థలాలను గుర్తించి రైతు పండించిన పంటను ఆరబోసుకునే విధంగా నియోజకవర్గ స్థాయిలో రైతాంగానికి ప్రతి గ్రామంలో సిమెంటుతో తయారుచేసిన కల్లాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర కార్యదర్శి పెదకాసు కుమారస్వామి డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి వరంగల్ జిల్లా నాయకులు పాల్గొన్నారు..

# 30 సంవత్సరాలుగా ఫుట్‌పాత్‌పై చిరు వ్యాపారులు చేసి బ్రతుకుతున్నాం.. మా పొట్టలు కొట్టొద్దు అంటూ రోడ్డుపై ధర్నా





మిర్యాలగూడ మే 22:-(వార్తమిర్రర్) : మిర్యాలగూడ పట్టణంలోని ప్రధాన సాగర్ రోడ్డుపై ఉన్న తోపుడు బండ్లు, డబ్బా కోట్లను పోలీసులు తొలగించడాన్ని నిరసిస్తూ చిరు వ్యాపారులు గురువారం స్థానిక సాగర్ రోడ్డుపై పండ్లు, ఇతర సామాగ్రి పారబోసి రాస్తారోకో చేశారు. రాస్తా రోకోతో ఇరువైపుల కిలో మీటర్ వరకు వాహనాలు నిలిచి పోయాయి, ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఒన్, టూ టౌన్, రూరల్ ఇన్స్పెక్టర్లు మోతిరాం, సోమనర్సయ్య, పిఎస్డి ప్రసాద్, ఎస్ఐలు రాంబాబు, వెంకటేశ్వర్లు, ఎఎస్ఐలు చంద్రయ్య, మట్టయ్య, పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా చిరువ్యాపారులు మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా ఫుట్ పాత్ పై వ్యాపారాలు చేస్తూ జీవిస్తున్నామని ఆకస్మాత్తుగా తమ బండ్లు, డబ్బాలు తొలగించి రోడ్డు పాలు చేశారని ఆరోపించారు. ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్ రావాలని నినాదాలు చేశారు. మాజీ కౌన్సిలర్లు ఎండీ. జాని క్రికెటర్, ఎ.గిరిధర్, ఎస్కే జావేద్ లు ఆందోళనకారుల వద్దకు వచ్చి సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే బిఎల్ఆర్ తో మాట్లాడి పరిష్కరిస్తామనడంతో ఆందోళన విరమించారు.

# కొత్తపల్లి గ్రామంలో సిసి రోడ్లను ప్రారంభించినఎమ్మెల్యే బాలునాయక్

**ఇందిరమ్మ ఇళ్లకు పూజ చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్**

**గ్రామాలలో ఇందిరమ్మ గ్రామ స్వరాజ్యం**



నేరేడుగొమ్ము మే 22 వార్త మిర్రర్ : నేరేడుగొమ్ము మండలం కొత్తపల్లి గ్రామంలో 30 లక్షలతో నిర్మాణం చేసిన సిసి రోడ్లు, 27 లక్షలతో ఎంపీపీ ఎస్ పాఠశాల లో వంటగది ప్రహరీ గోడ , నూతనంగా నిర్వహించే ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే బాలునాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వ పాలనలో పల్లె పల్లెనా ప్రగతి పరుగులు తీస్తుంది అని అన్నారు.ప్రజా అవసరాల కోసం ఊరూరా సిసి రోడ్లు, ప్రభుత్వ భవనాలను నిర్మిస్తున్నాం. ప్రతీ గ్రామంలో మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తానని అన్నారు. సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే బాలునాయక్ అధికారులను ఆదేశించారు. దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని, అన్నివేళలో ప్రజలకు అందుబాటులో ఉంటున్నాను అని అన్నారు. భారతదేశంలోనే నిరుపేదల కోసం ప్రవేశపెట్టిన కని,విని ఎరుగని పథకం ఇందిరమ్మ ఇండ్లు. ఇండ్ల నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలతో సంవత్సరానికి పెద్ద ఎత్తున 4.50 లక్షల ఇండ్లు నిర్మిస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణ అని అన్నారు. రాష్ట్రంలో పేదల సొంతింటి కల నెరవేరి ఆత్మగౌరవంతో బతకాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టింది అని అన్నారు. పైలట్ ప్రాజెక్ట్ గ్రామాలల్లో ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగంగా చురుగ్గా సాగుతున్నాయి అని అన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి తక్కువ ఖర్చు, నాణ్యతతో ఇండ్లను నిర్మించడానికి అధికారులకు పలు సూచనలు చేయడం జరిగింది.ఈ అంశాలపై ప్రధానంగా దృష్టి సారించి లబ్దిదారులకు అవగాహన కల్పించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు,మహిళా సంఘాల నాయకురాలు,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్న నాయకులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 22... హనుమాన్ జయంతి సందర్భంగా తార్నాక గణేష్ టెంపుల్లో బిజెపి నాయకులు బండ శివారెడ్డి ఆహ్వానం మేరకు టిడిపి తార్నాక డివిజన్ అధ్యక్షులు గండికోట విజయ్ కుమార్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. సింద్రాబాద్ నియోజకవర్గం తార్నాక డివిజన్ ,తార్నాక చౌరస్తాలో గణపతి దేవాలయం, హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ పూజలో జీఎం.రమేష్, కిరణ్ గౌడ్,వరకుప్పల గణేష్, సతీష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## కటాక్ష షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న సీనియర్ అడ్వకేట్ రామ్మోహన్‌సాగర్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : హైదరాబాద్ వనస్థలిపురం కటాక్ష సిల్క్స్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం సందర్భంగా హాజరైన సీనియర్ అడ్వకేట్ రామ్మోహన్ సాగర్, ఈ సందర్భంగా మాట్లాడుతూ భాగ్యనగరంలో వస్త్ర ప్రపంచంలో గొప్ప పేరు సంపాదించాలని, రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో బ్రాంచీలు ప్రారంభించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు, అనంతరం షాపింగ్ మాల్ ప్రారంభానికి విచ్చేసిన రామ్మోహన్ సాగర్ ని షాపింగ్ మహల్ యజమాని చింతల నరసింహ సాగర్ ఘనంగా సన్మానించారు



## నూతన దంపతులకు రామన్న కల్యాణ కానుక

దేవరకొండ మే 22 వార్త మిర్రర్: దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామంలో గత 5 సంవత్సరాలుగా ఆడపిల్ల వివాహ సమయంలో మైనంపల్లి మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమీ-రాంసింగ్ నాయక్ తన సొంతంగా 2016/- రూపాయలను రామన్న కల్యాణ కానుకను దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ సూచనతో అందిస్తున్నారు. గురువారం నాడు మైనంపల్లి గ్రామానికి చెందిన పులిజాల మల్లయ్య- సాయిలమ్మల కుమార్తె నందిని వివాహం శిరసనగండ్లకు చెందిన సందీప్ తో జరిగింది.ఈవివాహానికి హాజరై కానుకను అందించారు.వీరి పదవి కాలం అయిపోయిన కూడా కానుక ను అందిస్తున్నందుకు గ్రామస్థులు పలువురు అభినందిస్తున్నారు.వారితో మాజీ ఉప సర్పంచ్ వెంకట్. గ్రామస్తులు లాలయ్య.రామస్వామి మల్లయ్య.రాజు. కాశయ్య. ప్రవీణ్. తదితరులు ఉన్నారు



## హిందూ ఐక్యత శక్తి యాత్రలో పాల్గొన్న శ్రీరాములు అందెల

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. మే 22 : మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని మామిడిపల్లి గ్రామంలో శ్రీ పంచముఖి హనుమాన్ వ్యాయామశాల కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించినటువంటి హిందూ ఐక్యత శక్తి యాత్ర కు ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు హాజరై హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం ఆంజనేయ స్వామి విగ్రహానికి మహా హారతి ఇచ్చి కాషాయ జెండాను ఊపి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ధైర్యం, భక్తి, నిజాయితీ, జ్ఞానం, ఆరాధన, సేవ లాంటి లక్షణాలు ఆంజనేయస్వామి లో కనిపిస్తాయని...అలాంటి వీరుడు మనందరికీ ఆదర్శమని అన్నారు. నేడు మన భారతదేశం మీద, హిందూ ధర్మం మీద, మన సంస్కృతి, సాంప్రదాయాల మీద, మన దేవాలయాల మీద, అనేక దాడులు నిరంతరం జరుగుతున్నాయని, అలాంటి దుష్టశక్తులను ఎదుర్కోవడానికి హిందూ ధర్మ పరిరక్షణకు మనందరం సంఘటితం కావాలని.. ఆ హనుమంతుడు మనందరికీ శక్తిని ఇవ్వాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు. అలాగే మహేశ్వరం నియోజకవర్గంలో అక్రమంగా నివాసముంటున్న రోహింగ్యాల వల్ల అటు దేశానికి, ఇటు హిందూ ధర్మానికి ప్రమాదం పొంచి ఉందని..ప్రశాంతంగా జీవిస్తున్న హిందువుల పైన దాడి జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయని కావున హిందువులంతా సంఘటితమై ఈ రోహింగ్యాలను తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉండాలని హిందూ బంధువులందరికీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్, వివిధ క్షేత్రాల నాయకులు, హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. మే 22 : మహేశ్వరం మండల కేంద్రం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్ణగంటి సంజీవ కుమారుడు లిసందీప్ వివాహం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఉప్పరిగూడ ఏసిఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన వివాహా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రివర్యులు మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి వారితోపాటు మహేశ్వరం మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.




## వలిగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల మండలస్థాయి శిక్షణ కార్యక్రమం విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరచాలి: గుర్రం వెంకటేశ్వర్లు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఓరియంటేషన్ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులకు మండల స్థాయి 5 రోజుల శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయుల ఉద్దేశించి పూర్వ ఎంఈఓ, మోటివేషన్ స్పీకర్ గుర్రం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందించడం మరియు విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరచడం, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా కృషి చేయడం వంటి కొన్ని అంశాలపై మాట్లాడారు ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ స్థానిక ఎంఈఓ భాస్కర్, మరియు మండల వారీగా 70 మంది పైగా ఉపాధ్యాయులు పాల్గొన్నారు